

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట




గురువారం 18 జనవరి 2024


# మున్సిపాలిటీలలో...

## వంద శాతం పన్ను వసూలు కావాలి



- అనుమతి లేని నిర్మాణాలు,కబ్జాలు జరగరాదు
- పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి
- స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ను ఏర్పాటు చేయాలి
- ప్రాధాన్యత పనులను వెంటనే ప్రారంభించాలి
- వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలి
- పార్కుల నిర్వహణ బాగుండాలి
- మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్ర పరిధిలో తనిఖీ చేయాలి..

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ఫిబ్రవరి నెలాఖరు లోగా వంద శాతం పన్ను వసూళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను, (నల్లా)కులాయి బిల్లుల వసూల్లు, పార్కులు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, తదితర అంశాలపై కలెక్టర్ మున్సిపాలిటీ వారిగా సమీక్షించి దిశా నిర్దేశం చేసారు.


వివరాలు 5లో


# అక్రమంగా ఇసుక తరిలిస్తే

# కటిన చర్యలు తప్పవు..!

- అమర వీరుల కుటుంబాలకు ఇంటి స్థలం కోసం భూమి నీ పరిశీలించాలి.
- మండలనికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కోసం స్థల పరిశీలన పూర్తి కావాలి.

**: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అక్రమంగా ఇసుక తరలిస్తే కటినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అన్నారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో బుదవారం జిల్లా అధికారుల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు అక్రమంగా ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేసి, చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజా పాలన లో నమోదు చేసుకున్న అమరవీరుల కుటుంబాలకు స్థల పరిశీలన చేయాలని,ప్రతి మండలానికి ఒక ఇంటర్ నేషనల్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన పూర్తి చేయాలని ,ప్రభుత్వ భూమి నీ కాపాడాలని,స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 పూర్తి చేయాలన్నారు.ధరణి లో ఉన్న పెండింగ్ ఫైల్స్ ను, ధరణి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మాశ్రీ, ఆర్డీఓ లు, తహశీల్దార్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వివిధ నూతన భావనలను...

## ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పలు నుతన భవనలను బుధవారం ప్రారంబించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. బొప్పాపూర్ గ్రామంలో గౌడ సంఘం చౌదర్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం మోతే గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ బి సి యాదవ సంగం కుర్మ సంగం రీడింగ్ రూం కూడవెల్లి గ్రామ పంచాయతీ భవనము చిన్న నిజాంపేట్ గ్రామంలో కుర్మ సంఘం ,ముదిరాజ్ సంగం అక్బర్ పేట్ గ్రామంలో పల్లె దావఖాన (సబ్ సెంటర్ - హాస్పిటల్) భావనలను ప్రారంభించారు.ఈ గ్రామాల కార్యక్రమాలకు ఎంపీపీలు కొత్త పుష్పలత కిషన్ రెడ్డి గజ్జెల సాయిలు జెడ్ పి టి సిలు కడతాల రవీందర్ రెడ్డి సుకురిలక్ష్మిలింగం ఎంపీటీసీ లు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడి పల్లి రవి గ్రామల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు పి ఎ సి ఎస్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్ లు గ్రామ కమిటీ అధ్యక్షులు రైతు బంధు సమితి సభ్యులు కార్యకర్తలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.అనంతరం చౌదర్ పల్లి గ్రామములో దుబ్బరాజేశ్వరాస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారులు దుబ్బరాజం భాను ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించారు. కమిటి సభ్యులు సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ కొత్త రామానుజంగౌడ్.పట్నం స్వామి కిష్టయ్య దుబ్బరాజం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల

## నివారణకు చర్యలు చేపట్టాలి.

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.




వివరాలు 5లో

# గచ్చిబౌలి ఇందిరా నగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీకి వినతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి ఇందిరా నగర్ కాలనీలోని పలు సమస్యలు,చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి కాలనీ వాసులు బుధవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ డీఎల్ఎఫ్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో నుండి మురుగు నీరు కాలనీలోకి ప్రవహించి రోడ్లన్నీ మురుగవుతున్నాయని సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న మురుగు నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, త్వరలోనే కాలనీలో పర్యటిస్తామని, మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సయ్యద్ నయీమ్ ,అఫజల్ ,షఫీ, ఇక్బాల్, శేఖర్, రాజేంద్ర ,జోషి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు సీతారామ కళ్యాణాలు



చార్మినార్, మేజర్ న్యూస్: అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని లతామా ఫౌండేషన్ మాధవిలత ఆధ్వర్యంలో హైదరాబాదు పార్లమెంటు పరిధిలో ఆరు రోజుల పాటూ సీతారామ కళ్యాణాలను నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 22 నాడు అయోధ్యలో జరుగబోయే రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇది 500 సంవత్సరాలకు పైగా హైందవులు జరుపుతున్న పోరాటం, నిరీక్షణ యొక్క ఫలంగా భావిస్తూ భారతదేశ చరిత్రలో జరుగుతున్న ఇంతటి మహత్తర కార్యాన్ని పురస్కరించుకొని లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు పార్లమెంటు పరిధిలో ఆరు రోజుల పాటూ వివిధ ప్రాంతాలలో సీతారామ కళ్యాణాన్ని నిర్వహించాలని నిశ్చయించారు. తదనుగుణంగా మొట్ట మొదటి కళ్యాణాన్ని ఛార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చార్ కమాన్, మామా జుమ్లా ఫాటక్ వద్దనున్న మహావీర్ దళ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా లతామా ఫౌండేషన్ ఛైర్మన్, కార్యక్రమ నిర్వాహకురాలు మాధవిలత కొంపెల్ల ఆధ్వర్యంలో చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద పూజలు నిర్వహించి సీతా రాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం స్థానికంగా నివాసం ఉండే పదకొండు మంది దంపతుల ద్వారా ఘనంగా వేద మంత్రోచ్చరణల మధ్య సీతారామ కళ్యాణ వేడుకలు రెండు గంటల పాటు కొనసాగాయి. వివాహ మహోత్సవ అనంతరం ప్రసాద వితరణతో కార్యక్రమం సంపన్నమైంది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకురాలు మాధవిలత మాట్లాడుతూ ఆయోధ్యలో ప్రస్థుతం ఎంతో ఛారిత్రాత్మకమైన ఘట్టం ఆవిష్కారమవుతోందన్నారు. ఇంతటి మహోత్తర సమయాన్ని పురస్కరించుకొని దేశమంతా వేడుకలు జరుగుతున్నాయని, ఈ వేడుకలలో భాగంగానే లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణాలను పాత బస్తీలోని హైందవులతో కలసి వారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆరు రోజుల పాటూ వివిధ ప్రాంతాలలో నిర్వహించబోయే ఈ కళ్యాణాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లతామా ఫౌండేషన్ ఛైర్మన్ మాధవిలత కొంపెల్ల తోపాటూ స్థానిక కార్యక్రమ నిర్వాహకులైన డా. సరితా అగర్వాల్, పవన్ మిశ్రా, అనిల్ బజాజ్, నీరజ్ అగర్వాల్, పంకజ్ అగర్వాల్, గౌరి శంకర్ సోని, రేణు సోని, కాలీ చరణ్, సోహన్ లాల్, విష్ణు సోని, అనూప్ బన్సల్, ముఖేష్ అగర్వాల్ తదితరులతోపాటు మేఘారాణి అగర్వాల్ దంపతులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా చూసుకుంటా

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : నా మీద నమ్మకం ఉంచి నన్ను అత్యధిక మెజార్టీతో మళ్లీ గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా మీ వెంటే ఉంటా.. కష్టాల్లో తోడుంటా.. ఆపదొస్తే ఆదుకుంటా.. ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం 130- సుభాష్ నగర్ డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద గల బేతేలు ప్రార్థన మందిరం కుత్బుల్లాపూర్ కాన్స్టెన్సీ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే కేపీ వివేకానందను శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నా వెంటే ఉంటూ నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బాల లక్ష్మీనారాయణ, సిద్దిక్ క్యుసీసీఏ చైర్మన్ చౌరి, అద్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్రహం, పాస్టర్ ప్రభాకర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

# బంగారం అంటే అదో బంధం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : బంగారం అంటే అది కేవలం ఓ ఆభరణమో, లేదా ఓ వస్తువో కాదు.. బంగారం అంటే అదో బంధం. అదో దర్పం. ఎంత బంగారం ఉంటే అంత గొప్పగా ఫీల్ అయ్యే వారు మన దేశంలో చాలా మంది ఉంటారు. అందుకే ఏదైనా పండుగలు వచ్చినా.. లేదా ఇంట్లో ఏదైనా శుభకార్యాలు జరిగినా మొదట దృష్టి పెట్టేది బంగారం కొనుగోలు పైనే. పైగా ఇది లాభం తప్ప నష్టం లేని ఓ సురక్షిత పెట్టుబడి మార్గం కావడంతో అందరూ దీనిపై పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడుతున్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ్ దేవ్ జ్యువెలర్స్ షాప్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్తు లైన్లు మరమ్మతుల వల్ల నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ప్రగతి నగర్ ఏఈ కోరారు. 33 11కేవీ అలాప్ ఎస్ఎస్ నుండి వెలువడే 11 కేవీ ప్రగతి నగర్ ఫీడర్లో ఉదయం 10-00 నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు చెట్ల నరికివేత కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# సేవే లక్ష్యంగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎల్లవేళలా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు సాయశక్తుల కృషి చేస్తు, ప్రజల ఆదిరాభిమానాన్ని చూరగోనాలని గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్ కు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరణ -డాక్టర్.వూసల రజనీ గంగాధర్ సాహిత్య పుస్తకాల ఆవిష్కరణ..ముషీరాబాద్/ మేజర్ న్యూస్

# ఎన్‌కోర్-ఆల్‌కమ్ అత్యాధునిక ప్లాంట్

- భారత్‌లో తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ
- రూ.60 కోట్లతో సూరత్‌లో ఏర్పాటు
- అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీ
- హైదరాబాద్‌లో ఫ్యాబ్రికేషన్ యూనిట్



హైదరాబాద్: మేజర్ న్యూస్; అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఎన్కోర్-ఆల్కమ్ గుజరాత్లోని సూరత్ వద్ద 1,80,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ప్లాంటు నెలకొల్పుతోంది. ఈ ప్లాంటు కోసం కంపెనీ సుమారు రూ.60 కోట్లు వెచ్చిస్తోంది. అల్యూమినియం డోర్స్, విండోస్ విభాగంలో భారత్లో తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ ఇదేనని సంస్థ వెల్లడించింది. విస్తీర్ణం పరంగా దేశంలో అతిపెద్ద కేంద్రంగా నిలుస్తుందని ఎన్కోర్-ఆల్కమ్ ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. జర్మనీ సాంకేతికతతో రోజుకు 30,000 చదరవు అడుగుల తయారీ సామర్థ్యంతో మార్చికల్లా ఈ కేంద్రం సిద్ధం అవుతుందని చెప్పారు.

**ఆర్కిటెక్చరల్ ఉత్పాదనలు..** కొత్త ప్లాంటుతో 180 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇప్పటికే సూరత్లో 60,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో రోజుకు 10,000 చదరవు అడుగుల తయారీ సామర్థ్యం గల ప్లాంటు ఉంది. పోటీ కంపెనీలతో పోలిస్తే మా ఉత్పత్తులు 300 శాతం మెరుగ్గా ఉంటాయి. కస్టమర్ కోరుకున్నట్టు ఆర్కిటెక్చరల్ ఉత్పాదనలు మా ప్రత్యేకత. 60 కంపెనీలు క్లయింట్లుగా ఉన్నాయి అని శివ కోటి రెడ్డి చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జనవరి 19 నుంచి జరిగే ఏస్టెక్ ట్రేడ్ ఫెయిర్లో వినూత్న ఉత్తత్తులను ప్రదర్శిస్తామని ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్ తెలిపారు.

**ఫ్యాబ్రికేషన్ యూనిట్..** కంపెనీ హైదరాబాద్ సమీపంలోని మోకిల వద్ద 27,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫ్యాబ్రికేషన్ యూనిట్ మార్చికల్లా ప్రారంభం కానుంది. ఇక్కడే 10,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో ఎక్స్పీరియెన్స్ సెంటర్ రానుంది. ఫ్యాబ్రికేషన్ యూనిట్కై 180 మందిని నియమించుకోనున్నారు. ఎన్కోర్ ఇప్పటికే వుడ్ డోర్స్ తయారీలో ఉంది. దక్షిణాదిన ఎన్కోర్ బ్రాండ్లో, ఉత్తరాదిన ఆల్కమ్ బ్రాండ్లో కార్యకలాపాలు సాగిస్తున్నామని శివ కోటి రెడ్డి తెలిపారు. ఆల్కమ్ ఎనమిదేళ్ల క్రితమే సూరత్లో అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీ ప్లాంటు ప్రారంభించింది. 450 మంది సిబ్బంది ఉన్నారు. హైదరాబాద్ సమీపంలోని పటాన్చెరు ప్లాంటులో 300 మంది పనిచేస్తున్నారు. సూరత్ కొత్త ప్లాంటు అందుబాటులోకి వస్తే ఎన్కోర్ బ్రాండ్ అల్యూమినియం డోర్స్, విండోస్ను దక్షిణాదిన పరిచయం చేస్తాం అని వెల్లడించారు.

**ఏస్టెక్లో స్టాల్..** జనవరి 19 నుంచి మూడు రోజులపాటు హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో ఏస్టెక్ ట్రేడ్ ఫెయిర్ జరుగనుంది. 1.8 టన్నుల బరువున్న 18 అడుగుల ఎత్తైన విండోను ఎన్కోర్ ప్రదర్శించనుంది. కంపెనీ తయారు చేస్తున్న విభిన్న, వినూత్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరనున్నాయి.

# లైబ్రరీలు ఏర్పాటు చేసిన అనుముల శ్రీనివాస్

ముషీరాబాద్ /మేజర్ న్యూస్ - అనుముల శ్రీనివాస్ సంక్షిప్త పరిచయం వుట్టిన ఊరు గుండ్రంపల్లి గ్రామం చిట్యాల మండలం, నల్లగొండ జిల్లా కుటుంబ నేపథ్యం సాధారణ మధ్యతరగతి కుటుంబం తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడుసామాజిక కార్యక్రమాలు..అనుముల మాట ల్లోనే..ఎరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేసేటప్పుడు చిన్నా రుల గుండె ఆపరేషన్ కోసం కేర్ హాస్పిటల్ ఓ ఛానల్ వారు సంయు క్తంగా విరాళాలకు ఇచ్చిన పిలువుకు స్పందించి నా విరాళంతో పాటు కాలేజీ సిబ్బంది వద్ద సేకరించిన నగదుతో కేర్ ఫౌండేషన్ వారికి అందించడం జరిగిందిగ్రామీణ గ్రంథా లయ ఉద్యమానికి మూలం..నేను చదువుకునేటప్పుడు పాఠశాల విద్యాభ్యాసం చేసే సమయంలో నా గ్రామం గుండ్రంపల్లి లో గ్రంథాలయం అందుబాటులో ఉండేది కాదు. ఒకరోజు చిన్ననాటి మిత్రుడు కంకల మారయ్య కూతురు కూతురు వుట్టినరోజు వేడుకలకు వెళ్లడం జరిగింది ఆరోజు అక్కడే వచ్చిన కొంతమంది మిత్రులతో మన గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేద్దామని చెప్పను దానికి మిత్రులందరికీ ప్రాథమికంగా సరే అనడం జరిగింది.రెండవసారి గ్రంథాలయు ఏర్పాటుకు మరికొంత మంది మిత్రులను జత చేసి చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రాంగణంలో గ్రంథాలయ ఏర్పాటుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అంతరి ంచిపోతున్న చదివే అలవా టును కాపాడాలనే సదుద్దేశంతో ఊరూరా గ్రంథాలయాలు ప్రార ంభింప చేయాలని అది గుండ్రంపల్లి గ్రంథాలయం ద్వారా ప్రారం భించడం జరిగింది ఇలా 2006 నుండి నేటి వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా కరీం నగర్ కడప మొదలైన జిల్లాల్లో గ్రంథాలయాల ఏర్పాటు జరిగింది. విపంచి ఫౌండేషన్ ద్వారా ప్రధానంగా గ్రామీణ గ్రంథాలయాల ఏర్పాటు చేసాము. లైబ్రరీలు ఏ ర్పాటు చేస్తున్న అనుముల అభినందనీయుడు..



# నేటితరం పాలకులకు ఆదర్శం శ్రీకృష్ణదేవరాయలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నేటి తరం పాలకులకు ఆదర్శం శ్రీకృాఎష్ణదేవరాయలు అని శ్రీకృాఎష్ణ దేవరాయ కల్చరల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రమేష్ నాయుడు. ప్రజా రంజకమైన పాలన అందించి చక్రవర్తిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తి శ్రీకృాఎష్ణదేవరాయలు అని కొనియాడారు. సోమాజిగూడలోని ట్రస్ట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకృాఎష్ణదేవరాయల 553వ జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభిస్తామని తెలిపారు. ఓవైవు ప్రజా రంజకమైన పాలన అందిస్తూనే తన పాలనలో సాహిత్యానికి పెద్ద పీట వేసిన పాలకుడు దేవరాయలు అని అన్నారు. తెనాలి రామకృా ఎష్ణుడు, అలసాని పెద్దన్న వంటి అష్టదిగ్గజ కవులను తన ఆస్థాన కవులుగా నియమించుకొని దక్షిణాది సాహిత్యాన్ని ప్రపంచ నలుమూలకు వ్యాపింప చేసిన ఘనుడు అని అన్నారు. తాను జయించిన రాజుల పై కక్ష సాధింపు చర్యలకు దిగకుండా తిరిగి వారికి అప్పగించి ప్రజలకు మేలైన పాలన అందించాలని సూచించిన మహోన్నత వ్యక్తి శ్రీకృాఎష్ణదేవరాయలు అని అన్నారు. కేవలం సైనికులతోనే కాకుండా తన ఆస్థానంలోని పండితుల పాండిత్యంతో శత్రు రాజ్యా లపై విజయం సాధించిన ఘన కిరీటి దేవరాయులని అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని పేరుగాంచేందుకు బాటలు వేసింది దేవరాయులని అన్నారు. ప్రేమ వాత్సల్యంతో రాజ్యాలను పాలించాలని వందల ఏళ్ళ క్రితమేతిని బోధించిన మహా చక్రవర్తి నేటి పాలకులకు ఆదర్శప్రాయుడు అంటూ కొనియాడారు. సంస్కృాఎతి సాంప్ర దాయాలు దేశానికి వెన్నుముకగా ఉండాలని ఆనాడే ఆకాంక్షించిన మహనీయుడు అని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడాది పాటు శ్రీకృాఎష్ణదే వరాయల విశిష్టతను వివరించే కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని ట్రస్టీలు నెహ్రూ, ఉమాకాంతులు తెలిపారు.



## ఎన్టీఆర్ స్టేడియంలో ప్రత్యంగిరా

# మహా యజ్ఞం



సోమాజిగూడ, మేజర్‌న్యూస్ : లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ సిద్దేశ్వరి పీఠం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు నగరంలోని ఎన్టిఆర్ స్టేడియంలో కోటి ప్రత్యంగిరా మహా యాగము కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాహకులు శ్రీనివాస్, శర్మ, వ్యాపారవేత్త శ్రీనివాస్ తదితరులు ఎందుకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతి మహా స్వామి వారి అవతరణ దినోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యావత్ ప్రపంచంలోనే మానవులంతా సుఖ సంతోషాలతో సోదర భావంతో జీవించాలని చేస్తున్న ఈ మహా యాగానికి ప్రతి ఒక్కరు ఆహ్వానితులేనని తెలిపారు.

## శ్రీనివాస్ నగర్‌లో అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి శ్రీనివాస్ నగర్ లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం కొనసాగిస్తున్నారని స్తానికులు, కాలనీవాసుల ఫిర్యాదు మేరకు బుధవారం రోజున టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల ఫిర్యాదుల మేరకు సెక్షన్ అధికారి సరితా, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రకాష్, చైన్‌మెన్‌లు ఆంజనేయులు, చెంద్రశేఖర్, నాగయ్య, సిబ్బందితో నిర్మాణాన్ని కూల్చివేశారు.



పక్షవాతంతో బాధపడుతున్న మీర్ పేట్ కాలనీ డివిజన్ పార్టీ మహిళ ప్రెసిడెంట్ పర్వీన్ ని బుధవారం ఉప్పల్ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోదీ గారి పిలుపుమేరకు స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఈశ్వర మందిరంలో ఆలయ పరిశుభ్రతలో పాల్గొన్న శ్రీ బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు. తదనంతరం వారు మాట్లాడుతు పౌరులకు ప్రధాని నరేంద్రమోదీ గారు జనవరి 22న అయోధ్యలో రామమందిర శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో వారు ఇచ్చిన పిలుపు మేరకు దేశప్రజలందరూ తమ చుట్టూ ఉన్న దేవాలయాలలో పరిశుభ్రత కోసం సహకరించాలని కోరడంతో ఈరోజు సదాశివపేటలోని ఈశ్వర మందిర ఆలయానికి వెళ్లి స్వచ్ఛ తీర్త్ ప్రచారంలో భాగంగా శ్రమదానం చేయడం జరిగిందని అలాగే స్వామివారికీ ప్రత్యేకంగా అభిషేకం పూజాదికార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు మరియు పీఎంర్ యువసేన నాయకులు అనిల్ హరీష్



గుణాకర్ సోమశంకర్, వెంకట్, చిన్న సాయి నందు బస్వరాజ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి.

**: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల నీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో సమావేశ మందిరంలో బుదవారం 'రోడ్డు సేఫ్టీ కమిటీ ' అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని , రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.హెల్మెట్ పై ప్రజల్లో మరింత అవగహన కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బోర్డ్ లు,సూచికలు, సైన్ బోర్డ్ లు,రేడియం బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు.మూలమలుపుల దగ్గర హెచ్చరికల బోర్డ్ లు , స్పీడ్ లిమిట్ బోర్డ్ లు ,ఏర్పాటు చేసి , రోడ్డు గుంతలను పూడ్చి వేయాలన్నారు.స్పీడ్ బ్రేక్ లు ఏర్పాటు చేసి, మద్యం తాగి వాహనాలు నడిపే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని,రోడ్డు మరమ్మత్తులలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక పౌరుడు తెలుసుకోవాలని, రోడ్డు భద్రత పై బాధ్యత కల్గి ఉండాలన్నారు.దేశం లో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందన్నారు.ప్రతి 3 నిం: లకు రోడ్డు ప్రమాదాల వల్ల ఒకరు చనిపోతున్నారని తెలిపారు.కొద్ది పాటి నిర్లక్ష్యం ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయనే విషయాన్ని గ్రహించాలని అన్నారు.ఎక్కువ శాతం అధిక వేగం తో రోడ్డు పై వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. రోడ్డు పై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రతగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు నిబంధనలను,సూచనలను పాటిస్తూ వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, అదనపు ఎస్పీ మహేందర్ ,ఆర్టీసీ డీఎం సుధ డిఎం- హెచ్ ఓ చందు నాయక్, ఎక్సయిజ్ అధికారి రజాక్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవన్ని ఘనంగ నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జనవరి 26 రోజున గణతంత్ర దినోత్సవన్ని ఘనంగ నిర్వహించాలనీ సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో సమావేశ మందిరంలో బుదవారం గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లా లో గణతంత్ర దినోత్సవం ఘనంగ నిర్వహించి ,దేశానికి సేవ చేసిన ప్రముఖులను స్మరించుకోవలన్నరు.జనవరి26 ఉదయం 9 గం: కు కలెక్టర్ కార్యాలయ అవరణ లో జరుగు గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రాజర్షి షా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన ,అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. అధికారులు సమన్వయంతో బ్యారికేడినీగ్ ,పార్కింగ్ వేదిక ఏర్పాటు చేయాలన్నారు. సభ వేదికను పలు రంగుల పూల తో అలంకరించాలన్నారు.విద్యుత్ లో ఏలాంటి అంతరాయం కలగాకుండా చూడాలన్నారు.మెదక్ పట్టణం శుభ్రం గా ఉండేలా చూడాలని ,సున్నపు లైన్ వేయాలని, ప్రోటో కాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులకు, స్వాతంత్ర సమర యోధులకు ఆహ్వానించి ఆతిథ్యం ఇవ్వలన్నారు. స్వయం సహాయక బృందాలను,యువతను సమీకరించాలని తెలిపారు.అధికారులందరూ సమన్వయం తో గణతంత్ర వేడుకనువిజయవంతంగా నిర్వహించాలన్నారు.గణతంత్ర దినోత్సవం లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు, రమేష్, జిల్లా అధికారులు ,ఆర్డీఓ లు అంబదాస్ రాజేశ్వర్ , జయచంద్ర,శ్రీనివాస్ తహశీల్దార్ లు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి సేవా కార్యక్రమాలు అద్భుతం

**- ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి**





గజ్వేల్, మేజర్ న్యూస్; శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి కొనియాడారు. హిందువులు పవిత్రంగా జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తాలూకాస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 436 మంది మహిళలు పాల్గొన్నారు. వేములవాడ చందన ప్రథమ బహుమతి, తీర్థాల విజయలక్ష్మి ద్వీతీయ బహుమతి, ప్రొద్దుటూరి ప్రేమావతి తృతీయ బహుమతిని అందుకుని విజేతలుగా నిలిచారు. వీరికి ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి చేతుల మీదుగా బుధవారం కృష్ణాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాంస్కృతిక, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు ఉన్నాయన్నారు. రామకోటి సంస్థను స్థాపించి ధార్మిక, సామాజిక కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్న రామకోటి రామరాజు కృషి, పట్టుదల ఆమోఘం అని అభినందించారు. 50 మందికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, ధార రాంచంద్రం, ఉప్పల మధు, నేతి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టి పి టి యు) 2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్(టి పి టి యు), సంగారెడ్డి జిల్లా శాఖ 2024 క్యాలెండర్ ను సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటియు వ్యవస్థాపకులు వేణుగోపాల స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోల్ల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు నక్క రమేష్, ప్రధాన కార్యదర్శి భుజంగం, నాయకులు సతీష్, తుల్జయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ టీపీటీయు సంఘము తెలంగాణ సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన విషయం తనకు తెలుసని అదేవిధంగా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వాళ్ల సమస్యల పరిష్కారం కృషి చేస్తున్నారని అభిన్నదించారు. టి పి టి యు సంఘానికి ఎల్లవేళలా తన యొక్క సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## శ్రీవీరభద్రేశ్వరుడిని దర్శించుకున్న తహశీల్దార్

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామిని బుధవారం మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఉప తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ లు రాంచందర్, ప్రభాకర్ దర్శించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించారు, అర్చకులు వీరికి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.



## ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ 2కె రన్ నిర్వహణ



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండల అధికారులు బుధవారం నాడు ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ 2కె రన్ ను నిర్వహించడం జరిగింది, ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుండి చర్చి వరకు తిరిగి తహశీల్దార్ కార్యాలయం వరకు 2కె రన్ నిర్వహిస్తూ ఓటు హక్కు మన జన్మహక్కు,అందరూ తప్పకుండా ఓటును వినియోగించుకోవాలని నినాదాలు చేస్తూ,ఓటు విలువ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఓటు వెయ్యకపోతే జరిగే నష్టం గురించి తెలిజేస్తూ ,సరైన నాయకుడిని ఎన్నుకోవడంలో ప్రతిఒక్కరి ఓటు వాజ్రాయుధం లాంటిదాని, ప్రతిసారి ఎన్నికలు జరిగినప్పుడు కేవలం 70-80శాతం మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని ఇకనైనా ప్రజలందరూ ఓటు విలువను తెలుసుకుని తప్పకుండా ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని,అలాగే 18సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతిఒక్కరు ఓటర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీఓ వెంకటేశం,ఏఎస్సై ఇక్బాల్ హుస్సేన్,ఆర్ఐలు రాంచందర్, ప్రభాకర్ మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయాల సిబ్బంది పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో ఈనెల 19న అండర్ 14 బాల, బాలికల టచ్ రగ్బీ పోటీలు



మేజర్: న్యూస్ చేగుంట ::--మెదక్ జిల్లా స్థాయి 14 సంవత్సరాలలోపు బాల,బాలికల టచ్ రగ్బీ పోటీలు ఈనెల 19న చేగుంటలో ని ఆదర్శ పాఠశాల ఆవరణలోని మైదానంలో జరుగుతాయని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు.పోటీలలో పాల్గొనేవారు జన్మదిన ధృవ పత్రం, ఆధార్ కార్డు, బోనాఫైడ్ ధృవ పత్రాలతో కావాలని, ఆరోజు ఉదయం 9 గంటల లోగా పాఠశాల పి.డి. వెంకటేష్ కు రిపోర్టు చేయాలని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు 2010, 2011, 2012 సంవత్సరాలలో జన్మించిన వారై ఉండాలన్నారు. అంతకు ముందుగాని ఆ తర్వాత గాని జన్మించిన వారిని అనుమతించడం జరగదు అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల చివరి వారంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు 9573296678 సెల్ ఫోన్ నెంబర్ ను ప్రదించాలని గణేష్ తెలిపారు.

# మున్సిపాలిటీలలో...

# వంద శాతం పన్ను వసూలు కావాలి



మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో వంద శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను, నీటి కుళాయి బిల్లుల వసూళ్లు కావాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పన్ను వసూలు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ల కు సూచించారు.బిల్ కలెక్టర్ వారీగా ఆస్తి పన్ను లక్ష్యాన్ని నిర్ణయించి, రోజువారి వసూళ్ల వివరాల నివేదికను అందించాలని, మొండి బకాయిలు ఉన్నచోట మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పనితీరు బాగలేని బిల్ కలెక్టర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.వేతనాలు, విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని సూచించారు.మున్సిపాలిటీలలో ఫుట్ పాత్స్, జంక్షన్ లలో ఎక్కడా ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ అనుమతించ వద్దన్నారు.ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని, పట్టణ ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన, స్వచ్ఛ వాతావరణం కల్పించాలన్నారు.మున్సిపాలిటీ లలోని అన్ని పార్కులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలాచూడాలన్నారు. పార్కుల నిర్వహణ బాగుండాలన్నారు. పార్కులు, పబ్లిక్ టాయిలెట్స్ ని మున్సిపల్ కమిషనర్లు తనిఖీ చేసి సక్రమంగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. ప్రతిరోజు ఉదయం 6 నుండి 6 :30 గంటల సమయంలో పారిశుద్ధ్య నిర్వహణ తీరుతెన్నులను క్షేత్ర పరిధిలో తనిఖీ చేయాలని, రెగ్యూలర్ గా అన్ని వార్డులు సందర్శించి, వార్డు ప్రజలతో ఇంట్రాక్ట్ కావాలని, ఏవేని సమస్యలు దృష్టికి వచ్చినట్లయితే పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు.మున్సిపాలిటీ పరిధిలో ఏలాంటి కబ్జాలు, అక్రమ నిర్మాణాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏలాంటి ఫిర్యాదు వచ్చినా, వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమతి లేని నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి కూల్చి వేయాలన్నారు.వీధి వ్యాపారుల కోసం అవసరమున్న చోట స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని,ప్రతి రోజూ ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరిగేలా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలన్నారు.మున్సిపాలిటీలలోని ప్రాధాన్యత పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంగారెడ్డి, జహీరాబాద్ నారాయణఖేడ్, ఆందోల్- జోగిపేట, సదాశివపేట, బొల్లారం, తెల్లాపూర్, అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఈ ఈ, డి ఈ లు, ఆర్ ఐ లు,తదితరులు పాల్గొన్నారు.



## నేడు గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీ కృతజ్ఞత సభ

- హాజరవనున్న మాజీ మంత్రి హరీష్ రావు
- మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్; : నేడు గజ్వేల్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కృతజ్ఞత సభను నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సభను గజ్వేల్ పట్టణంలోని స్థానిక శోభా గార్డెన్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కృతజ్ఞత సభ కార్యక్రమానికి మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలి వచ్చి బీఆర్ఎస్ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను, నాయకులను ప్రతాప్ రెడ్డి కోరారు.

## కొనసాగుతున్న హనుమాన్ మందిర విరాళాల సేకరణ



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో హనుమంతుడి ఆలయం పునర్నిర్మాణం చేస్తున్న సందర్భంగా బుధవారం మరోమారు పెద్దలు,యువకులు ఇంటింటికి, దుకాణసముదాయాలకు తిరుగుతూ విరాళాలను సేకరించడం జరిగింది,గతంలో చందాలను రాసి డబ్బులను ఇవ్వలేని వాళ్ళు ఇచ్చి మందిర నిర్మాణం తొందరగా పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు, అలాగే ఎవరైనా విరాళాలు ఇచ్చేవారు సంప్రదించాలని గ్రామ పెద్దలు తెలిపారు.

## హనుమాన్ మందిర నిర్మాణానికై

### కులమతాలకు అతీతంగా విరాళాలు అందజేత



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో హనుమాన్ మందిరం పునర్నిర్మిస్తున్న సందర్భంగా చేపడుతున్న విరాళాల సేకరణ లో భాగంగా కులమతాలకు అతీతంగా హిందు,ముస్లిం,క్రైస్తవులు అనే భేదాబావం లేకుండా అందరూ తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు,ఈ నేపథ్యంలో బుధవారం నాడు గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసప్ప మందిర నిర్మాణానికై 1,51000/-రూపాయల చందాను రాయడం జరిగింది.

# 'విరించి హాస్పిటల్' లో మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

- థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతితో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి ఏబీవో అననుకూల మూత్రపిండ మార్పిడి
- ప్రపంచంలోనే ఇది మొదటి కేసు
- సంక్లిష్టమైన మూత్రపిండ మార్పిడి కోసం 'ఏ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' గా గుర్తింపు



హైదరాబాద్, 17 జనవరి 2024: 'విరించి హాస్పిటల్' లో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి విజయవంతంగా మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సిండ్రోమ్‌తో బాధపడుతున్న ఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ ఉన్న రోగికి ఈ శస్త్రచికిత్స చేశారు. దేశంలో మొదటిసారి అతి తక్కువ ఖర్చుతో ఈ విధమైన ఆపరేషన్ పూర్తి అయ్యింది. ఏబీవో అననుకూలత కారణంగా ఈ కేసు చాలా సంక్లిష్టంగా మారింది. అయితే, నెఫ్రాలజీ విభాగం అధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ నేతృత్వంలోని నిపుణులు సవాళ్లను అధిగమించి ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. రోగి డిశ్చార్జ్ కావాల్సి ఉంది. ఈ మేరకు బంజారాహిల్స్ లోని హాస్పిటల్ ఆవరణలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ టీమ్ హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ నెఫ్రాలజీ డాక్టర్ కేఎస్ నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడ, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ మెడి మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు వైద్యుల మాటల్లోనే.. 'థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సిండ్రోమ్ వల్ల ఎర్ర రక్త కణాల తగ్గుతాయి. ధమనులలో రక్తం గడ్డకట్టడంతో అవయవ నష్టం జరుగుతుంది. కిడ్నీ దాత రక్తం, గ్రహీత రక్తం భిన్నంగా ఉన్నప్పుడు మార్పిడిని ఏబీవో ఇన్‌కంపాట్ అంటారు. రక్తంలో ఇటువంటి అననుకూలత ఉన్నప్పుడు మూత్రపిండాన్ని అమర్చడం సాధ్యం కాదు. ఇంకొకరి కిడ్నీ ని అమర్చుకోవాలి. వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ముందుగా గ్రహించాలి. మార్పిడి తరువాత వునరావృా ఎతమయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి పరిశీలన చేయాలి. దాత, గ్రహీత మధ్య ఏబీవో అననుకూలత ఉన్న సందర్భాల్లో ఈ సమస్య అనేక రెట్లు పెరుగుతుంది. ఏబీవో అనుకూలత మూత్రపిండ మార్పిడిలో టీఎంఏ ప్రమాదంతో ముడిపడి ఉంటుంది. టీఎంఏ కారణంగా ఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ (ఈఎస్ఆర్డీ) కేసులలో ఈ ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది' అని చెప్పారు. 'జార్ఖండ్ రాష్ట్రంలోని జమ్తారాకు చెందిన రామన్ కుమార్ సింగ్ (37) మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు మూత్రపిండ మార్పిడి అవసరమైంది. దాత అయిన తన అక్క టింకు సింగ్ కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. బ్లడ్ గ్రూప్ సరిపోయే దాత లేకపోవడంతో ఆమె కిడ్నీని అమర్చాల్సి వచ్చింది. సంక్లిష్టమైన కేసులను నిర్వహించడంలో అనుభవం ఉన్నందున రోగిని ప్రత్యేకంగా విరించి ఆసుపత్రిలో చేర్చారు. మార్పిడి కోసం రోగితోనూ కుటుంబ సభ్యులతోనూ నెఫ్రాలజీ బృాఎందం చర్చలు జరిపింది. సరైన ఫలితాల కోసం రోగి జన్యు, కాంప్లిమెంట్ యాంటీబాడీ విశ్లేషణలతో సహా సమగ్రమైన ప్రీ ట్రాన్స్‌ప్లాంట్ పరీక్ష చేయించుకున్నారు. రిటుక్సిమాబ్ అనే శక్తివంతమైన ఇమ్యునోసప్రెసివ్ డ్రగ్‌తో సహా తగిన ప్రీ ట్రాన్స్‌ప్లాంట్ మందులను తీసుకున్నారు. టీఎంఏ ప్రమాదాన్ని తగ్గించడానికి రక్తపోటు అదువులో ఉంచి శస్త్రచికిత్స నిర్వహించాం' అని తెలిపారు.'మార్పిడి చేసిన కొన్ని గంటల్లోనే రోగి భాధను అనుభవించారు, ప్లాస్మా మార్పిడి, రిటుక్సిమాబ్ ద్వారా వెంటనే గుర్తించి చికిత్స చేశాం, రోగి చికిత్సకు ప్రతిస్పందించాడు, రెండు వారాలలో సాధారణ మూత్రపిండాల పనితీరుతో ఇంటికి డిశ్చార్జ్ కానున్నారు. విరించి హాస్పిటల్స్‌లో ఏబీవో అననుకూల మూత్రపిండ మార్పిడిలో టీఎంఏ నిర్వహణ, మూత్రపిండాల వ్యాధి చికిత్సలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ప్రపంచంలో ఇలాంటివి చాలా అరుదుగా ఉన్నందున ఈ కేసు ప్రత్యేకంగా గుర్తించదగినది. ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృాఎందం అంకితభావం, నైవుణ్యం హైలైట్ గా నిలిచింది. ప్లాస్మా ఎక్స్ఛేంజ్ సెషన్‌లు, రిటుక్సిమాబ్ పోస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ నిర్వహణ ఖర్చుతో కూడుకున్న పని. ఇకులిజూమాబ్ అనే ఔషధం యూకే నుంచి తెప్పించాం. ఇది చాలా ఖరీదైనది, ఇది భారతదేశంలో అందుబాటులో లేదు. ఈ ఔషధాన్ని జీవితాంతం క్రమం తప్పకుండా ఇవ్వాలి' అని తెలిపారు.'ఎక్యులిజుమాబ్ చికిత్సకు మొదటి సంవత్సరంలో సుమారు 1.2 కోట్లు, రెండో సంవత్సరం మార్పిడి తరువాత సంవత్సరానికి సుమారు 75 లక్షలు ఖర్చు అవుతుంది. నెఫ్రాలజీ బృాఎందం అందించిన వైద్య సహకారం, సంరక్షణ వల్ల రోగి విజయవంతంగా కోలుకోవడానికి అవకాశం ఏర్పడింది. కిడ్నీ మార్పిడి తర్వాత మూత్రపిండ పనితీరు బాగా మెరుగుపడింది. ఈ విజయం స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా మాత్రమే కాకుండా, కిడ్నీ మార్పిడి రంగంలో ముఖ్యంగా టీఎంఏ ఉన్న రోగులలో ఏబీవో అననుకూల మార్పిడికి సంబంధించిన జ్ఞానాన్ని ఇచ్చేందుకు దోహదపడుతుంది. రమణ్ కుమార్ సింగ్ కోలుకున్నాక పుట్టినరోజును ఐసీయూలో జరుపుకున్నారు' అని వెల్లడించారు.

# బస్తీలో పర్యటన



ముషీరాబాద్ /మేజర్ న్యూస్ – రాంనగర్ చౌరస్తాలో డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించి బస్తీలో పర్యటిస్తూ బస్తి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ . బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, ముషీరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, సుధాకర్ గుప్తా, ముదిగొండ మురళి, కేశవాపురం అరుణ్, రవి యాదవ్, పోస్టర్ శ్రీనివాస్, డేవిడ్ రాజ్, శివ ముదిరాజ్, అడిక్మెట్, డివిజన్ కార్యదర్శి సురేందర్, భాస్కర్, ప్రవీణ్ ముదిరాజ్, సతీష్, శ్రీధర్ గౌడ్, గోరఖ్నాథ్, సంధ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన..

# అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి మజిద్ పక్కనే పరిమితులను మించి నిర్మాణం కొనసాగిస్తున్నారు అని స్థానిక బస్తీవాసుల ఫిర్యాదులమేరకు సూర్య పేపర్‌లో వార్త నెల క్రింద దీనిపై ప్రచురణ జరిగింది. సూర్య కథనానికి టౌన్ ప్లానింగ్ అధికారులు, ఏసీపీ ఫిర్యాదుల మేరకు అధికారులు సెక్షన్ అధికారిని సరిత ఆధ్వర్యంలో చైన్ మెన్ చంద్రశేఖర్, తన అధికార సిబ్బందితో బుధవారం రోజున పరిమితులను మించి నిర్మిస్తున్న నిర్మాణం గోడలను కూల్చివేశారు.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ – కేంద్ర మంత్రి నిధులతో అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి అయిందిముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లోని అశోక్ నగర్ అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నుతన భవనాన్ని సందర్శించారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ .పావని వినయ్ కుమార్ .కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు తమ ప్రత్యేక నిధులలో నుండి రూ: 65 లక్షలవ్యయాన్ని మంజురుచేసి, ఎం పి లక్ష్మణ్ పర్యవేక్షణలో కమ్యు నిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసుకుందని. కార్పొరేటర్ గా తాము ఎప్పటికప్పుడు అధికారులు,కాంట్రాక్టర్ తో సమీక్షిస్తూ పనులను పరిశీలించడం జరిగిందని అన్నారు.కావున మరో వారం రోజుల గడువులో కేంద్ర మంత్రి మరియు ఎం పి చేతులమీదుగా కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ వివరించారు

# జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సును జయప్రదం చేయండి

## డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఈనెల 21వ తేదీన ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లిలో సిద్ధార్థ యోగ విద్యాలయం మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృాఎతి విజ్ఞాన చికిత్స సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మెన్ డాక్టర్ గన్నా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవాళి ఆరోగ్యరీత్యా అత్యవసర క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. మానవుడు తన సౌలభ్యం కోసం నూతన విజ్ఞానాలను ఆవిష్కరిస్తూ ఉన్నప్పటికీ అది మానవాళి ఆరోగ్యాన్ని సంరక్షించడం లో ప్రకృాఎతికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనలేక పోతున్నారు. 3000వేల ఏండ్ల క్రితమే గౌతమ బుద్ధుడు, జీవకుడు ఈ విషయాలను తెలియజేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీజీ 100ఏండ్ల క్రితమే ప్రకృాఎతి చికిత్సావిధానాలు గురించి వివరించారు. గత 24సంవత్సరాలు గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి కేంద్రంగా ప్రకృాఎతి వైద్యులు డాక్టర్ కె వై రామచంద్ర, డాక్టర్ ఎం జి పద్మ ఇంటింటికీ తిరిగి ప్రకృాఎతి వైద్య చికిత్స అందిస్తూ మెళుకువలను ప్రజలకు పరిచయం చేస్తూ ప్రకృాఎతే వైద్యుడు, ఆహారమే ఔషధము అని తెలియజేయడం జరిగింది. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సుస్థిర విద్యా, వ్యవసాయం సమగ్ర గ్రామీణ అభివృాఎద్ధి పర్యావరణ పరిరక్షణ కోసం కృాఎషి చేస్తూ 2018నుడి రామచంద్ర ప్రకృాఎతి ఆశ్రమం ద్వారా ఎందరికో ఉచిత వైద్యాన్ని అందజేయడం జరిగింది. అందులో భాగంగానే ఈనెల 21న ఆదివారం రోజు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరిగే జాతీయ ప్రకృాఎతి విజ్ఞాన చికిత్స సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ జాతీయ సదస్సులో వంద రకాల దేశవాళీ బియ్యం ప్రదర్శన, వందరకాల కూరగాయల దేశవాళి విత్తనాల ప్రదర్శన, మగ్గం చేనేత మట్టి కుండలు తయారీ ప్రదర్శనలు, సహజరంగులు, ఖాదీ చేనేత తాటి ఆకుల బొమ్మలు, ఔషద మొక్కలు, గానుగ నూనె సిరి ధాన్యాలు ఇతర ప్రదర్శనలు అమ్మకాలు మరియు ప్రముఖుల సందేశాలు, ప్రకృాఎతి వైద్యం ద్వారా చికిత్స పొంది వ్యాధులు తగ్గిన వారి అనుభవాలను పంచు కోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాలా ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, మహిళా కన్వీనర్ యానాళ రాధిక, సాహితీ కన్వీనర్ గిరిధర్ పొట్లపల్లి, పర్యావరణ విభాగం కన్వీనర్ టి సురేందర్, ప్రచార కార్యదర్శి కె సుభాష్ చంద్ర, గ్రామ నిర్మాతల విభాగం కన్వీనర్ గుండాల గోవర్ధన్, కో ఆర్డినేటర్ లు సాయితేజ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , హమీద్ పటేల్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ , మంజుల రఘునాథ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సాయి బాబా లతో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాతి పర్వదినం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ గారి తో చర్చించడం జరిగింది అని , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , గతంలో అభివృఎద్ధి పనులకు నెలకు డివిజన్ల వారిగా 8 కోట్లు విడుదల అయ్యేవని ,కాగా ఇప్పుడు 4 కోట్లు మాత్రమే మంజూరు అవుతున్నాయని, అవి కూడా సకాలంలో రాలేకపోతున్నాయని, సకాలంలో మంజూరు అయ్యేలా చూడలని , అభివృఎద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, వర్షాలకు గుంతలు పడితే పూడ్చలేని పరిస్థితి నెలకొందని , రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ దృఎష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృఎద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృఎద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృఎషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.

# ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్

## ప్రజాలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు





కేపిహెచ్‌బి కాలనీ, మేజర్ న్యూస్: ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్టు విద్య వెంకట్‌ను నియమిస్తున్నట్లు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు ఓ ప్రకటనలో తెలిపారు.సమాజానికి సేవలు అందించాలన్న సదుద్దేశంతో 1976 లో ప్రజా ఆలోచన వేదిక స్థాపించడం జరిగింది. ప్రజాలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న నేను ప్రజల్లో సామాజిక స్పృహను పెంపొందించేందుకు కృషి చేస్తూ సమాజంలో నెలకొన్న అసమానతలు రూపుమాపడానికి కృషి చేయడం జరుగుతుంది. రాజ్యాంగానికి లోబడి చట్ట ప్రకారం కార్యక్రమాలు చేస్తూ ప్రజా ఆలోచన వేదిక నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజల పక్షాన నిలబ డింది. నీతి నిజాయితీ ధర్మం ను కాపాడేందుకు నిరంతరం సేవలందిస్తుంది ప్రజాలోచని వేదిక. బాధ్యత గల వ్యక్తులను గౌరవిస్తూ మున్సిపల్ కార్మికుల నుండి సమాజానికి సేవలందిస్తూ ప్రజా సమస్యల పట్ల ఆదర్శ సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులను సన్మానం చేసింది. ప్రజలకు సేవలు అందించే రాజకీయ నాయకులను ప్రోత్సహిస్తూ పౌరుల్లో బాధ్యత పెంచేందుకు కృషి చేస్తూ అధికారుల్లో జవాబుదారితనం పెంచేందుకు కృషి చేస్తుంది ప్రజా ఆలోచన వేదిక. వయోభారం వల్ల ప్రజాలోచన వేదిక సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నాను. విద్య వెంకట్ (సీనియర్ జర్నలిస్టు)ను ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులుగా నియమించడం జరిగింది. భవిష్యత్తు ప్రజా ఆలోచన వేదిక కార్యక్రమాలు విద్య వెంకట్ నిర్వహిస్తారు.

## వనస్థలి హుడా ఓపెన్ ఆడిటోరియంలో ఆకట్టుకుంటున్న

# ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా

- నాణ్యమైన వస్త్రాలు, అందమైన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు సరసమైన ధరలు
- హస్త కళలను ఆదరిద్దాం - కళాకారులకు పని కల్పిద్దాం
- ఎగ్జిబిషన్ చైర్మన్ ఆక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రోడ్డులో ఉన్న హుడా ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా వస్త్ర ప్రియులకు ఆకట్టుకుంటుంది.

ఎగ్జిబిషన్‌లో కళాకారులు ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ వస్తువులు వినియోగదారులను ఆలరిస్తున్నాయి. అందమైన రకరకాల డిజైన్‌లతో కూడిన మన్నికైన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను వినియోగదారులు ఇష్టంతో కొనుగోలు చేస్తు సందడి చేస్తున్నారు. మేళాలో ఉన్న నాణ్యమైన చేనేత వస్త్రాలు వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. నాణ్యమైన చేనేత వస్త్రాలు, డిజైనరీ శారీస్ ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉండడంతో వస్త్ర ప్రియులు మక్కువ చూపుతున్నారు. చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ వస్తువులకు వనస్థలి వాసుల నుంచి మంచి ఆదరణ అందుతుందని కాలనీల వాసులు అధిక సంఖ్యలో మేళాను సందర్శించి తమకు ఇష్టమైన వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను కొనుగోలు చేస్తున్నారని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ శారీస్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, అక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలతో పాటు ఇతర వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని వారు వివరించారు.

# రజనీ గంగాధర్ సాహిత్యం ఆవిష్కరణ




ముషీరాబాద్/మేజర్ న్యూస్ - డాక్టర్ పూసల రజనీ గంగాధర్ రచించిన 3సాహిత్య పుస్తకాల ఆవిష్కరణ త్యాగరాయ గానసభ లో జరిగింది.సామెత కథలు / పద్య సౌరభం /గాన గంధర్వ ఘంటసాల హరికథ- 3 పుస్తకాల ఆవిష్కరణ జరిగింది.సాహితికిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు సభాధ్యక్షత వహించారు.విమల సాహితి అధ్యక్షులు డాక్టర్. జెల్ది విద్యాధర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీ.విరజానంద బీ.జయ ప్రకాష్ రుద్రరాజు శ్రీనివాస రాజు ఎం డీ మౌలా బంగారు వీబీ ఆచార్యులు బండి రాజుల శంకరం - అతిథులుగా హాజరయ్యారు.వులవర్తి కృఎష్ణ మూర్తి బాల గంగాధరయ్య గజవల్లి దశరథ రామయ్య కందేపి రాజ్యలక్ష్మి తంగిరాల చక్రవర్తి మందపాక అరుణ కుమారి కేఎల్ కామేశ్వర రావు తంగేళ్ళపల్లి కనకా చారికవితా గానం చేసారు.వ్యాఖాన కళా ప్రవీణ పెద్దురి వెంకట దాసు కవి సమ్మేళనం నిర్వహించారు.పూసల ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటి ఈ కార్య క్రమాన్ని నిర్వహించింది పూసల నరేష్ చక్రవర్తి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## శాలివాహన కుమ్మరి సంఘం

# అభివృద్ధికి కృషి చేస్తా



కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి డివిజన్ శాలివాహన కుమ్మరి సంగం బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించటం జరిగింది .ఈ సందర్భంగా 2018 లో శాలివాహన కుమ్మరి సంగం కి అలర్ట్మెంట్ అయింది ,ఈ సంఘానికి సంబందించి డెవలప్ మెంట్ చేయించాలని వారు ఎమ్మెల్యే ని కలిసి సమస్యలను వివరించటం జరిగింది .దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంఘానికి సంబందించి అభివృఎద్ది కార్యక్రమాలను తప్పకుండ నెరవేరుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి సంగం అధ్యక్షులు కె బాలరాజు ,సెక్రటరి డి నాథం ,కె రాజు ,నరేష్ ,రవి ,మహేష్ గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి ,బొడిగా రాజు గౌడ్ ,తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు.

## ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ ఛాంపియన్‌గా పాస్కల్ వెర్లిన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మెక్సికో సిటీలో జరిగిన ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్షిప్ సీజన్ 10కి ఎలక్ట్రిఫైయింగ్ ప్రారంభంలో టాగ్ హ్యూయర్ పోర్స్ చే యొక్క పాస్కల్ వెర్లీన్ ఈ సీజన్లో మొదటి విజయాన్ని సాధించడానికి అద్భుత డ్రైవింగ్ను ప్రదర్శించాడు. వెహ్ర్లీన్ ఆటోడ్రోమో హెర్మనోస్ రోడగ్రేజ్ తన ప్రఖ్యాత పరాక్రమాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. మెక్సికోలో ఇప్పుడు నాల్గవ జూలియస్ బేర్ పోల్ పొజిషన్ను దేశంలోనే రెండవ రేసు విజయంగా మార్చాడు. పూర్తి కోర్సు పరిస్థితులలో అటాక్ మోడ్ ఛార్జ సమయంలో క్లుప్తంగా ఆధిక్యంలోకి వచ్చినప్పటికీ, జర్మన్-మారిషియన్ డ్రైవర్ తన ఆధిక్యాన్ని తిరిగి పొందడానికి ముందుగా ముగింపు రేఖను దాటడానికి సమయానుకూలంగా అధిగమించడానికి తన నైపుణ్యం స్థితిస్థాపకతను ప్రదర్శించాడు. ఫార్ములా ఈ రేసులో వేర్లిన్ విజయం కూడా చివరి మూడు మెక్సికో సిటీ ఈ-ప్రిక్స్ ఈవెంట్లలో మూడవ పోర్స్చే పవర్డ్ విజేతగా పోర్స్చే పవర్ట్రెయిన్ విజయాన్ని పటిష్టం చేస్తుంది. పోడియంపై వెర్లీన్లో చేరిన సెబాస్టియన్ బ్యూమి రెండవ స్థానంలో ఎన్విజన్ రేసింగ్కు మరియు మూడవ స్థానంలో జాగ్వార్ టీ సీఎస్ రేసింగ్ యొక్క కొత్త సంతకం చేసిన నిక్ కాసిడీ ఉన్నారు.

# సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఈరోజు బుధవారం నాడు సోదాలు నిర్వహించడం జరిగింది. ఓ ఇంటి నెంబర్ ఇవ్వడం కోసం లంచం అడిగిన క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఆఫీస్‌లో ఏసీబీ దాడులు నిర్వహించారు. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సిద్ధాపూర్ హౌసింగ్ బోర్డులో ఉన్న ఈకో వ్యాలు వెంచర్‌లో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు 2023 సెప్టెంబర్ 25న ఇంటి నెంబర్ ఇవ్వాలని మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నాడన్నారు. ఇంటి నెంబర్ ఇవ్వాలంటే రూ.10వేలు ఇవ్వాలని ఆర్ఐ పంతగి వెంకట్‌రావు అవుట్సోర్సింగ్ ఉద్యోగి వేణుగోపాల్ డిమాండ్ చేయించడన్నారు. బాధితుడు డిసెంబర్ 25న ఏసీబీని ఆశ్రయించరు. బుదవారం మున్సపల్ ఆఫీసులో దాడులు నిర్వహించగా ఆర్ఐ పతంగా వెంకట్‌రావు, అవుట్సోర్సింగ్ సిబ్బంది వేణుగోపాల్ రెడ్ హాడెడ్గా దొరికారన్నారు. అవినీతి నిరోధక చట్టం 7బి/12 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసుకొని నిందుతులను అదుపుతోకి తీసుకున్నామన్నారు. ఈ దర్యప్తులో ఏసీబీ సీఐ వెంకట్ రాజ్, ఇనిస్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

# జనవరి 25 జాతీయ ఓటర్ల

- దినోత్సవం ను విజయవంతం చేయాలి.

## : జిల్లా కలెక్టర్ రాజర్షి షా.






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈ నెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో బుదవారం జిల్లా అధికారులు, ఆర్డీఓ లు, తహశీల్దార్ లు,మెదక్ జిల్లాలో ఉన్న కళాశాల ప్రిన్సిపల్స్ , కళాశాల శాఖ అదివతులతో (హెచ్ ఓ డి) ల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం , నియోజక వర్గం, మండల కేంద్రంల లో ర్యాలీ లు నిర్వహించాలని,జిల్లా లో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలో, కళాశాలలో వ్యాస రచన,ఉపన్యాస,చిత్రలేఖనం ,లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎలక్ట్రోరాల్ లిటరసీ క్లబ్స్ అధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.ఉత్తమ ఈఎల్సి లు, బిఎల్వో లకు,జిల్లా స్థాయి లో గెలుపొందిన విద్యార్థులకు, ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసిస పత్రలు పంపిణీ చేస్తామన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓ లు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరపాలన్నారు. నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఓటరు కార్డు లను అందజేయాలన్నారు ఓటు వేయడం మించి మరొకటి లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.జనవరి 1 ,2024 నాటికి 18 సం : నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి తెలిపారు. 20,21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాముడి విగ్రహ ప్రతిష్టాపనకు సిద్దేశ్వర స్వామికి ఆహ్వానం



ఝరాసంగం, మేజర్: ఈనెల 22న అయోధ్య లో జరిగే శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్ కు ఆహ్వానం లభించింది. ఈ మేరకు శ్రీ దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గ్రామస్తుల ఆధ్వర్యంలో వివరాలను వెల్లడించారు. దత్త గిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వ మానవ ధర్మ ప్రచారం, వైదిక సేవ, ధర్మ ప్రచారాలను అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ వారు ఆహ్వానించడం ఆనందదాయకమని తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోట శ్రీనివాస్, రమేష్ పాటిల్, నాగన్న, గొల్ల నరసింహులు, బోయిని ఎల్లన్న, కోట వెంకన్న, వడ్ల సంగమేశ్వర్, ఓంకార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను నిలిపివేయాలి

చేగుంట: మేజర్ న్యూస్ :-మండల కేంద్రమైన చేగుంటలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేయాలని చేగుంట కాంగ్రెస్ మండల పార్టీ ఎ.సీ సెల్ అధ్యక్షులు సిరుగోజి నర్సింలు గ్రామ కార్యదర్శికి వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. చేగుంటలో ని మక్కరాజుపేట రోడ్డున నిర్మించిన బ్రిడ్జ్ క్రింద ఉన్న నాళాలకు అడ్డంగా గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గృహ నిర్మాణం చేపట్టారని, దానివల్ల చెరువు నుండి పెద్ద ఎత్తున వచ్చే నీటి ప్రవాహం కు ఈ నిర్మాణం అడ్డుగా ఉంటుందని దరఖాస్తులో తెలిపారు. నీటి ప్రవాహానికి నిర్మాణం అడ్డుగా ఉండడం వల్ల వెనక్కి తట్టిన నీళ్ల దళితులు నివసించే ఇండ్లలో కి వస్తాయని నర్సింలు ఫిర్యాదులో తెలిపారు.ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ బ్రిడ్జ్ చుట్టుపక్కల అనేక నిర్మాణాలు జరుగుతున్న గ్రామపంచాయతీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో పెద్ద ఎత్తున మీరు ప్రవహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అయినా,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి ఎలాంటి ధృవ పత్రాలు లేనప్పటికీ గ్రామపంచాయతీ నిర్మాణాలు జరిపించడం, అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. చేగుంట లో జరిగే అక్రమ నిర్మాణాలపై గ్రామపంచాయతీ నుండి చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

# భాష కాదు, నీతి ముఖ్యం

## శ్రీనివాసాచారి రాజకీయ, మనో విశ్లేషకులు



తూప్రాన్: మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భాష గురించి ఒక అనవసర సంవాదం ప్రధాన మీడియాలో, సోషల్ మీడియాలో జరుగుతోంది. భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు ఆయన భాషను ఎద్దేవా చేస్తూ ట్రోలింగ్ చేయడం సరికాదు. ఆ మాటకొస్తే ఎవ్వరి భాషైనా వారు పుట్టి పెరిగిన, నేర్చుకున్న పరిసరాలను బట్టి వస్తుంది. ఈ మాత్రం అవగాహన లేని పింకీలు ముఖ్యమంత్రిని అవమానం చేయడం సభ్యత కాదు. ప్రతి మనిషి మనసులో మూడు రకాల వలయాలు లేదా చక్రాలు లేదా స్థితిలో ఉంటాయి. అవి ఒకటి నైతికత దానినే మనం నీతి, నిజాయితీ అంటాం. ఇక రెండవది పర్సనాలిటీ అభివృద్ధి. గుణగణాలు, మంచి చెడు, సమస్యల్ని పరిష్కరించే శక్తి, ఇతర శక్తి సామర్థ్యాలు మొదలగునవి. ఇక చివరిది భాష. ఈ మూడు లక్షణాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల, పార్టీ పెద్దల, ప్రభుత్వ పెద్దల్లో మొదటి అంశం బాగా లోపించింది. వారికి పర్సనాలిటీ డెవలప్మెంట్, భాష నైపుణ్యాలు బాగా ఉన్నాయి. నీతిలేని పర్సనాలిటీ డెవలప్మెంట్, భాష నైపుణ్యాలు వృథా అని చెప్పవచ్చు. నీతి బాహ్యంగా గత దశాబ్దంలో వాళ్ళు తెలంగాణలో చేసిన పెంట అంతా ఇంతా కాదు.

ఇచ్చిన మాటలు, చేసిన దుర్మార్గం, చిల్లర మల్లర కథలు అదంతా మరిపించడానికి ముఖ్యమంత్రిని విషయంలో తప్పు పట్టడం వారి అభద్రతను, అస్థిరతను, మోస పూరిత బుద్ధిని తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారు. భాష పుట్టుకతో వచ్చే గొప్ప నైపుణ్యం ఏమీ కాదు. మనం చెప్పదలుచుకున్న భావాన్ని ఏదైనా ఒక భాషలో స్పష్టంగా చెప్పగలిగితే చాలు. నిజానికి భావవ్యక్తీకరణకు మాత్రమే భాష అవసరం. వ్యక్తీకరణ సరిగ్గా జరిగిందా, చెప్పదలుచుకున్నది చెప్పామా అది సరిపోతుంది. అన్ని భాషలు నేర్చుకోవడం ఎవ్వరి తరము కాదు. కానీ పరిపాలించే సమర్థత, నిర్ణయాలు తీసుకునే ధైర్యం, ప్రజల పట్ల సహృదయం, అంతేకాదు కెసిఆర్ లాంటి పరమ చెత్త నియంతను చిత్తు చేసిన తెగువ, బిఆర్ఎస్ ను తుత్తునియలు చేసిన వ్యూహం రేవంత్ రెడ్డికి ఉన్నాయి. ఇవి 100 భాషలు వచ్చిన వాడికంటే గొప్పవి. మనసులో మాలిన్యం పెట్టుకుని, ప్రజల సొమ్మును దోచుకునే దొంగలకు ఎన్ని విద్యలు వచ్చినా, ఇన్ని భాషలు వచ్చినా, ఎన్ని కల్మకుంట్ల కళలు వచ్చినా ఏం ప్రయోజనం? అందుకే తెలంగాణలో ఒక నానుడి ఉంది – ఏది ఒంకరున్నా ఉన్నా నియత్ సక్కగా ఉండాలి రా!. ఈ నియత్ సక్కగా లేకపోవడం వల్లనే కెసిఆర్ ఓడిపోయింది, టిఆర్ఎస్ ప్రభుత్వం బొక్కబోర్లా పడింది. కవితక్కను ఈడీ పిలిచింది. మీ నియత్ సక్కగ లేకనే కదా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీకు శిక్షలు ఎప్పుడు పడతాయా ఎదురుచూస్తున్నది. మళ్లీ చెబుతున్నాను – భాష కాదు, నియత్ ముఖ్యం. మీకు లేనిది, రేవంత్ లో ఉన్నది.

# మాచ్నూర్‌లో యువకుడి అదృశ్యం



ఝరాసంగం,మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ పూట ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన ఝరాసంగం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచ్నూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రాజేందర్ రెడ్డి కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మాచ్నూర్ కు చెందిన ఏర్పుల స్వప్నతో హైదరాబాద్ కు చెందిన సాయినాథ్(25)కు గత రెండున్నర సంవత్సరంలో క్రితం పెళ్లి జరగగా ఇల్లరికంగా వారు మాచ్నూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. వారికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. కాగా బతుకుతెరువు కోసం సాయినాథ్ గత కొన్ని రోజులుగా రాయికోడులో అమీర్ కోళ్ల బండిపై పనిచేస్తూ ఇటీవల మానివేశాడు. అయితే తిరిగి జహీరాబాద్లో మరో కోళ్ల బండిపై పనిచేస్తానని చెప్పి సంక్రాంతి పండుగ రోజున సోమవారం మధ్యాహ్నం సాయినాథ్ జహీరాబాద్ కు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సాయినాథ్ కుటుంబ సభ్యులు బెంగతో తమ గ్రామంలో, బంధువులు, మిత్రులను వాకాపు చేసి వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. సాయినాథ్ భార్య ఏర్పుల స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శబరి గిరీశుడు శ్రీ అయ్యప్ప స్వామి ఆభరణాల శోభాయాత్రను మంగళవారం నాడు సంగారెడ్డి పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సాహితీ రాము అయ్యప్ప గురుస్వామి ఆధ్వర్యంలో స్థానిక సంజీవనగర్ హనుమాన్ ఆలయం నుండి మహిళల కోలాటాలు, భజనలు, కేరళ వాయిద్యాలు, అయ్యప్ప మాలాధారుల నృత్యాలు, శరణు ఘోషల నడుమ శ్రీ నవరత్న హనుమాన్ సహిత అయ్యప్ప ఆలయం వరకు శ్రీ అయ్యప్ప దేవుని ఆభరణాల శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం నవరత్న ఆలయంలో భక్తుల కొంగు బంగారమై కొలువు తీరిన హరిహర నందనుడు శ్రీ అయ్యప్ప దేవుని మూలమూర్తికి బంగారు ఆభరణాలను అలంకరించి పర్వదిన పూజలను శాస్త్రోక్తంగా జరిపారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు అయ్యప్ప మాల దారులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.